DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 08-03-2026

## ములుగు కాంగ్రెస్ పార్టీలో మహిళా మణుల సేవలు

- తెలంగాణ రాష్ట్ర మంత్రిగా డాక్టర్ సీతక్క
- ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగ కళ్యాణి సేవలు
- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షు రాలుగా మద్దాలి నాగమణి సేవలు
- ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి సేవలు
- కాంగ్రెస్ పార్టీ ములుగు మండలం మహిళా విభాగం అధ్యక్షురాలుగా గుంటోజు పావని సేవలు
- మంత్రి సీతక్క ఆశీస్సులతోనే గుర్తింపు అంటున్న మహిళా నాయకురాళ్లు



8



# మహిళా సాధికారికతకు పెద్దపీట...!!

## మహిళలు అన్నిరంగాల్లో రానించాలె...

- మహిళలు చైతన్య మైతెనె గ్రామాలు పురోగతి,,,
- కాంగ్రెసుప్రభుత్వం మహిళల కు ఎన్నొ సంక్షేమపథకాలు,,
- మహిళలను మహారాణులుగ చేసెదిశగా పనులు,,,
- నేడు ప్రపంచ మహిళా దినో త్సవం,,,

4

ఏటూరునాగారంక్షేత్రం డిడి9వార్త మార్చి 07

మహిళలు అన్నీరంగాలలో రానిస్తె ఇంటిల్లి పాదిని చక్కబెట్టును మహిళల అభివృద్ధికి కాంగ్రేసుప్రభుత్వం పెద్దపీట వేసింది ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు ఎన్నెన్నొ పథకాలు అమలుచేస్తున్నారు ఇటీవాల ముఖ్యమంత్రి దేవాదుల సందర్సిం చిన పృుడు మహళలరైతులు అక్కడికి చేరుకుని సమస్య లను సి ఎం దృష్టికి తెచ్చారు, ఉచితబ స్సుప్ర యణం దేశం లొనె మంచిపేరుతెచ్చింది  ప్రతిరోజు ఇంటిపనులకోసం మహిళలు సామాగ్రికి, పెండ్లిళ్ల కువెల్లెందుకు ప్రతినెల,ప్రతి రోజు ఏదొకపనిమీద బస్సుప్ర యణిస్తున్నారు రూ 100 నుంచిగ్రామస్తాయి ప్రయ ణం,,రూ 500 పట్టణాలకు, రు1200 లు నగరాలకు బసులలో ప్రయణిస్తు పనులుచేసు కుంటున్నారు ప్రభుత్వమె ప్రయణంఖ ర్చులను ఆర్టిసికి చెల్లిస్తుంది,,ప్రతిరోజు లక్షలాదిరూపాయలను మహిళలకోసం ప్రభుత్వం ఖర్చుచేస్తుంది..

## గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వ్యాక్సిన్..

6



## ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రారంభం

- అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలోని మహిళా కౌన్సిలర్లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని సన్మానించిన ఎమ్మెల్యే జారె...
- పట్టణంలో ర్యాలీ నిర్వహించిన ప్రజాప్రతినిధులు అధికారులు..

9



# సదా మీ సేవలో..... సర్వర్ అహ్మద్

- వృత్తి ఉపాధ్యాయుడు.. ప్రవృత్తి సామాజిక సేవ ...
- గిరిజన గుడాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయుడు
- పప్కాపురంలో పాఠశాల నెలకొల్పిన విద్యావేత్త
- ఓ చేత బోధన మరో చేత ఉపాధ్యాయుల సమస్యలపై
- ప్రజల్లో చైతన్యం నింపుతున్న టీచర్ ...
- సర్వర్ ను వరించిన పలు అవార్డులు...
- సెప్టెంబర్ 2026 లో పదవి విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు
- సమాజ సేవకే తన జీవితం అంకితం
- కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో గ్రామీణ గ్రంథాలయం
- తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి. సర్వర్ అహ్మద్







**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ అహ్మద్ మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. గత 16 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ అనేక అవార్డులకు ఎంపికయ్యారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాక ప్రజల్లో సామాజిక చైతన్యం నింపుతూ గిరిజనులు, పేద ప్రజల అభ్యున్నతికి దోహద పడుతున్నారు. మొదటినుంచి సామాజిక స్పృహ కలిగి అనేక అవార్డులను అందుకున్నారు.

తన బావ స్వర్గీయ గోరెమియ సార్ ప్రేరణ స్ఫూర్తితో ఎదిగిన సర్వర్ తన విద్యాభ్యాసము ఘనపురం పాఠశాలలో 10వ తరగతి వరకు పూర్తి చేశారు. తర్వాత ఇంటర్మీడియట్ ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి, టిటిసి మెదక్ జిల్లాలో పూర్తి చేయడం జరిగింది. చిన్నతనంలోనే వైద్య వృత్తిని ఎంచుకొని అందులో నిష్ణాతులైన ఆయన బాబా నర్సింగ్ హోమ్ పేరుతో లక్ష్మీదేవి పేటలో ఆసుపత్రి నెలకొల్పి వేలాది మందికి వైద్య సేవలు అందించారు. తదనంతరం పది సంవత్సరాలు పాత్రికేయునిగా పనిచేసే సమాజంలో ప్రజలను చైతన్యపరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన తర్వాత గిరిజనగూడాలలో వెలుగులు నింపారు.

2010 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి మొట్టమొదటిగా ఏటూరు నాగారం మండలంలోని పప్కాపురం గ్రామంలో ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. అక్కడి నుండి విద్యార్థులు వ్యవసాయ పనులకు, కూలి పనులకు, వెళ్లేవారు అలాంటి తరుణంలో సర్వర్ అహ్మద్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామంలోని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో ఎంతో కృషి చేశారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు విద్య యొక్క అవశ్యకతను వివరిస్తూ పాఠశాలలో 100% పిల్లలను బడిలో చేర్పించేలా కృషి చేశారు. అలాగే పాఠశాలకు స్థలం లేనందున గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులను సమావేశపరిచి రెండు ఎకరాల స్థలాన్ని పాఠశాలకు ఇప్పించేలా కృషి చేసి చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాబోధన నిర్వహించడం జరిగింది. పాఠశాలలో డ్రాప్ అవుట్ లేకపోవడం ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడంతో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఈ పాఠశాల మోడల్ స్కూల్ గా ఎంపికైంది. దీంతో మండలంలోని పాప్కాపురం పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు రావడం అప్పటి కలెక్టర్ ఆకునూరి మురళి తో పాటు ఐటిడిఏ,పి ఓ ,జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి సర్వర్ అహ్మద్ ను అభినందించారు. అంతేకాకుండా సర్వర్ అహ్మద్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్( టి టి యు )భూపాలపల్లి , ములుగు జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తున్నారు.

**కలాం ఫౌండేషన్ ద్వారా.....**

**గ్రామస్తుల లో సామాజిక చైతన్యం....**

సర్వర్ అహ్మద్ 16 సంవత్సరాలలో ఉపాధ్యాయ వృత్తితో విద్యార్థులను ఉత్తములు గా తీర్చిదిద్దడమే కాకుండా పాప్కాపురం గ్రామస్తులకు, యువజన సంఘాలకు,ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇప్పించడం జరిగింది. అలాగే మహిళా సంఘాలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి వారికి కుట్టు మిషన్లు ఇప్పించడం జరిగింది. పాప్కపురం గ్రామాలలోని వివిధ సంఘాలను చైతన్య పరిచి గుత్తి కోయ గిరిజనుల జీవన విధానంపై పరిశోధనలు చేపట్టారు .గుత్తి కోయ అడవులు కాల్చడం, చెట్లు నరకడం, వన్య మృగాలను చంపడం వద్దని వారికి అవగాహన కల్పించారు .అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా కొమరం భీమ్ నగర్ గా నామకరణం చేసి విద్యార్థులకు ఒక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే విద్యార్థులను ఉన్నత చదువులను ప్రోత్సహించారు. 100% మద్యపానం నిషేధం గ్రామంగా తీర్చిదిద్దారు. వరించిన పలు అవార్డులు.... సర్వర్ అహ్మద్ కు చేస్తున్న సామాజిక సేవను గుర్తించిన ప్రభుత్వం జూన్ 2 ,2015 లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 10116 రూపాయలు నగదు ఇచ్చి శాలువల తో జిల్లా స్థాయి అధికారులు సన్మానించారు . అంతేకాకుండా రాష్ట్ర ,జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాటు అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు.201920 సంవత్సరం గాను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని యునిస్కో ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డును అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సర్వర్ అహ్మద్ కు కేంద్ర హోం శాఖ మంత్రి కిషన్ రెడ్డి , తెలంగాణ జల వనరుల కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ రావు, మాజీ ఎమ్మెల్సీ చుక్క రామయ్య చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు ఉపాధ్యాయ సంఘాలు, ఆయా యువజన సంఘాలు, మహిళా సంఘాలు ఆకాంక్షిస్తున్నాయి.

# రామగుండంలో ప్రజాపాలన కాదు.. లాఠీ పాలన నడుస్తుంది

- ఖనిలో న్యాయవాదులకు రక్షణ కరువే.?
- ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలం.
- వన్ టౌన్ సిఐ పై చర్యలు తీసుకోవాలి.




**డిడి9వార్త / రామగుండం మర్చి 8:**

రామగుండం నియోజకవర్గం లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు నియంతల.. బాధితులపైకే లాఠీలు ఝులుపుతున్నారని బాధితుల పక్షాన ప్రశ్నించే ప్రతిపక్షాలు, ప్రజలు, న్యాయవాదులపై అమానుషంగా ప్రవర్తిస్తున్నారని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార నిరసన దీక్షలకు వ్యాల్ల హరీష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండంలో రాజ్ ఠాగూర్ ప్రజా పాలన పేరుతో నిరుపేద ల ఇండ్లు కూల్చడం ప్రశ్నించే గొంతులను అణగదొక్కడం గా రాజ్యమేలుతున్నారని ప్రజాస్వామ్యము న్యాయవ్యవస్థను కూడా కించపరుస్తూ న్యాయవాదులు అనే కనీస గౌరవం లేకుండా పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకొని పోలీసు రాజ్యం నడిపిస్తున్నారని ప్రజాస్వామ్యానికి ఇలాంటి విధానం మంచిది కాదని రామగుండం ఎమ్మెల్యే వెంటనే సీఐపై చర్యలు తీసుకొని న్యాయవాదులకు భద్రత కల్పించాలని కోరారు.

గత నెల రోజుల క్రితం స్థానిక న్యాయవాది మార్కాపురం తిలక్ పై వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అనుచితంగా అమర్యాద గా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనలో పాల్గొన్న కానిస్టేబుల్ పై కూడా వెంటనే సంబంధిత ఉన్నదా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు న్యాయం జరిగేంత వరకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్, బక్కి కిషన్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొలాడి శ్రీనివాస్ రావు , పర్శ స్వాతి, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, అల్లి గణేష్, బోట్ల పోషం, కడమండ్ల శ్రీహరి,కొండ సురేష్ పోయిల రవి ముజీబ్, రెహమాన్, షరీఫ్, అబ్దుల్ ఖాదీర్, దాడి తిరుమల్, ఉదయ్, శ్రీనివాస్ రావు, యుగేందర్, శివానంద, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఏం పి పి, గాంభిరావుపేట తిరుపతి

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 8:**

పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట వేణుమాధవ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ అధికారి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించడం జరిగిందని పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించి విద్యార్థులు అన్ని రంగాల్లో విజయకేతనం ఎదిరించి ఉన్నత స్థాయిలో నిలవాలంటే దానికి ఉపాధ్యాయులే కావున ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్ది గొప్ప మేధావులుగా తీసుకువెళ్లాలని విద్యార్థులకు నిత్యవసర వసతులు , భోజన వసతులు సరిగా కనిపిస్తున్నారా లేదా అని పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకోవడం జరిగిందని, విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలు తప్పకుండా కల్పించాలని మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరివేణుమాధవ్,సర్పంచ్ ఆరు ముళ్ళ మాధవి మల్లేష్, పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, పంచాయతీ కార్యదర్శి సాగర్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోటివేషన్ సెషన్ లో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి

- **జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మార్చి 14వ తేదీ నుండి 2025 26 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 9వ తేదీ సోమవారం రోజు ఉదయం 9:30 నుండి 12:30 వరకుపాఠశాల విద్యాశాఖ సెక్రటరీ డాక్టర్ యోగిత రాణా రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్నటువంటి విద్యార్థులతో టి సాట్ ద్వారా ముఖాముఖి కానున్నారు. కావున ములుగు జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులు టి సాట్ ద్వారా సెక్రటరీ మేడం గారి మోటివేషన్ సెషన్ ముఖాముఖికి తప్పకుండా హాజరై వీక్షించేలా ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి తెలిపారు.

ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉన్నటువంటి ఐఎఫ్పి ప్యానల్స్ ద్వారా టిసార్ట్ కార్యక్రమం వారి వారి పాఠశాల విద్యార్థులకు చూపించాలని, సెక్రటరీ మేడం గారితో ప్రత్యక్షంగా సంభాషించే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించాలని, పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు సెక్రటరీ మేడం గారు ఇచ్చే సూచనలను నోట్ చేసుకొని విద్యార్థులు పాటించేలా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో పాటుగా పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు కలిసి వీక్షించాలని వారు అన్నారు.



# ఇచ్చిన మాటకు కట్టుబడి

- **హామీలు నెరవేరుస్తున్న సర్పంచ్...**
- **లక్ష్మీదేవి పేటలో రామాలయ నిర్మాణానికి భూమి పూజ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో శనివారం నూతన రామాలయ నిర్మాణానికి సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ దంపతులు భూమి పూజ కార్యక్రమాన్నీ నిర్వహించారు. వేద పండితుడు గోవర్ధన శాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ మాట్లాడారు. గ్రామంలో ఆలయం నిర్మించుకోవాలనేది ఇక్కడి ప్రజల దశాబ్దాల కళ అని దానిని నిజం చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. ఈరోజుతో ఆలయ నిర్మాణానికి తొలి బీజం పడిందని, అందరి సహకారంతో ఆలయ నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు సీతక్క సహకారంతో పాటు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. శ్రీరాముని ఆలయ నిర్మాణానికి ముందుకు రావడంతో భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమి పూజ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఎంబటి సదయ్య, ఉప సర్పంచ్ కొండ తిరుపతి తో పాటు వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతకు పెద్దపీట...!!

- **మహిళలు అన్నిరంగాల్లో రానించాలె,,,**
- **మహిళలు చైతన్యమైతెనె గ్రామాలు పురోగతి,,,**
- **కాంగ్రెసుప్రభుత్వం మహిళలకు ఎన్నొ సంక్షేమపథకాలు,,**
- **మహిళలను మహరాణులుగ చేసెదిశగా పనులు,,,**
- **నేడు ప్రపంచమహిళా దినోత్సవం,,,**



**ఏటూరునాగారంక్షైం డిడి9వార్త మార్చి 07**

మహిళలు అన్నీరంగాలలో రానిస్తె ఇంటిల్లి పాదిని చక్కబెట్టును మహిళల అభివృద్ధికి కాంగ్రేసుప్రభుత్వం

పెద్దపీట వేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు ఎన్నెన్నొ పథకాలు అమలుచేస్తున్నారు ఇటీవాల ముఖ్యమంత్రి దేవాదుల సందర్శించిన పుడు మహళలరైతులు అక్కడికి చేరుకుని సమస్య లను సి ఎం దృష్టికి తెచ్చారు, ఉచితబ స్సుప్ర యణం దేశంలొనె మంచిపేరుతెచ్చింది ప్రతిరోజు ఇంటిపనులకోసం మహిళలు సామాగ్రికి, పెండ్లిళ్ల కువెల్లెందుకు ప్రతినెల,ప్రతి రోజు ఏదొకపనిమీద బస్సుప్ర యణిస్తున్నారు రూ 100 నుంచిగ్రామస్తాయి ప్రయణం,,రూ 500 పట్టణాలకు, రు1200 లు నగరాలకు బసులలో ప్రయణిస్తు పనులుచేసు కుంటున్నారు ప్రభుత్వమె ప్రయణంఖ ర్చులను ఆర్టిసికి చెల్లిస్తుంది,, ప్రతిరోజు లక్షలాదిరూపాయలను మహిళలకోసం ప్రభుత్వం ఖర్చుచేస్తుంది,,

**స్వయంసాయక రుణ సాయం,,!!**

మహిళలకు ప్రభుత్వం వడ్డీలే ని రుణాలను అందజేసింది,ఇంటిల్లిపాది అభివృద్ధి సాదించుటకు ఈరుణాలు దోహదపడుతున్నాయి ఓక్కొక్కమహిళ గ్రూపుకు రూ15లక్షలను అందజేసింధి తాడ్వాయి మండలవ్యాప్తంగా 160 మహిళాసంఘాలు నడుస్తున్నాయి ఇందులొ రెగ్యులర్ గనడిసేవి అందులొ సగమైన ఉంటాయి ఈ రుణాలు తెచ్చుకుని,2,,3,, నెలలుకావస్తుంది ఈవడ్డిలేని రుణాలతొ వ్యవసాయ పెత్తులడులు,,ఇండ్లలొ కుటీరపరిశ్మలు నెకొల్పుకుని స్వయం ఉపాది పొందుతున్నారు విస్తర్లు కుట్టిషాపులకు విక్రయించడం పాడిగేదెలు కొనుక్కుని పాలను గ్రామంలొ ఇంట్టికి హోటల్లలొ అమ్ముకుని పైసా,,పైసా కూడబెట్టు కుంతున్నారు,

**రాజకీయలలో సైతం మహిళ లె ప్రజకప్రతినిధులు,,,!!**

స్వయం సాయకంగా అభివృద్దినె కాకుండా రాజకీయలలో సైతం? హిళలకు పేద్దపీట వేస్తుంది గ్రామస్తాయిలొని వార్డుసబ్యులు,,సర్పంచులు మహిళలకు ప్రాదాన్యం ఇస్తురాజకీయలలొ అగ్రబాగాన నిలిపింధి రాజకీయపరంగా మహిళలను ముందంజలొ ఉంచింది మంత్రిసీతక్క సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి అభివృద్ధికి దొహదపడ్డారు,,మేడారం ట్రస్టుబొర్డుచైర్ పర్సన్ గా తాడ్వాయికి చెంది ఇర్పసుకన్యసునీల్ దొరను ఎంపికచేశారు కమిటిసబ్యులంతా మహిళలనె ఉంచారు కనివిని ఎరుగని రీతిలొ చరిత్రసృష్టించారు,,

## దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు

# రాజేందర్ కి ఘనంగా 42వ జన్మదిన శుభాకాంక్షలు

**మంగపేట మార్చి 07డీడీ 9 వార్త**

దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ 42వ జన్మదిన వేడుకలు హన్మకొండలోని హరిత హోటల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు దళిత, బహుజన మరియు సామాజిక సంఘాల నాయకులు రాజేందర్ ని కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబు రావు, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్, మాల మహానాడు హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏ. రామ్ చందర్ తదితరులు పాల్గొని రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చుంచు రాజేందర్ దళిత బహుజనుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, అభిమానులు కూడా పాల్గొని రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# ఖని న్యాయవాదుల నిరాహార దీక్షలకు ఏఐటీయూసీ–ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మద్దతు

- **సీఐ ప్రవర్తనపై తీవ్ర ఖండన సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 07 (డిడి9 వార్త):**

గోదావరిఖని ఖని న్యాయవాదులు చేపట్టిన నిరాహార దీక్షలకు ఏఐటీయూసీ మరియు ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు మద్దతు తెలిపారు. స్థానిక సీఐ న్యాయవాదులతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. స్థానిక సీఐ గతంలో కూడా ఇలాంటి ప్రవర్తన చూపారని, ఇది తరచుగా జరుగుతోందని వారు విమర్శించారు. న్యాయవాదుల పట్ల అవహేళనగా ప్రవర్తించడం సరైంది కాదని, చట్టాల పట్ల గౌరవం ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక శాసన సభ్యుడు జోక్యం చేసుకుని పోలీస్ అధికారులతో




సమావేశం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులకు న్యాయం జరిగే వరకు తమ మద్దతు కొనసాగుతుందని, ఇతర సంఘాలతో కలిసి ఐక్యంగా ఉద్యమాలు చేపడతామని నాయకులు తెలిపారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించాలి

- **జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ రావడం శుభపరిణామం**
- **సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజ**
- **ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి – జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి.సంజీవరావు**
- **ఏడాదిలో ఫ్యాక్టరీ పూర్తి చేసే అవకాశం – ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి**




**మంగపేట మార్చి 07డీడీ 9 వార్త**

మంగపేట మండలంలోని రాజుపేట రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి.సంజీవరావు, కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఏటూరునాగారం డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కొప్పిరి లావణ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి.సంజీవరావు మాట్లాడుతూ తరతరాలుగా రైతులు సంప్రదాయ వ్యవసాయంపై ఆధారపడి సాగు చేస్తూ అనేక నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే దీర్ఘకాలంలో రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు రైతులకు మంచి లాభాలను అందిస్తుందని వివరించారు. జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపన జరగడం రైతులకు ఎంతో శుభపరిణామమని, దీని ద్వారా రైతులు పండించిన పంటకు సమీపంలోనే మార్కెట్ లభిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో మంగపేట మండలం జిల్లాలోనే ముందంజలో ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని మరింత విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని పిలుపునిచ్చారు. కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు చైతన్యవంతులని కొనియాడారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలోపు ఫ్యాక్టరీ ప్రారంభం అయ్యే అవకాశముందని తెలిపారు. ఏటూరునాగారం డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కొప్పిరి లావణ్య మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విధానం, మొక్కల నాటడం, ప్రారంభ దశలో అంతర పంటల సాగు, ఎరువుల వాడకం, పంట సంరక్షణ, కోత దశ వంటి అంశాలపై రైతులకు విపులంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) మౌనిక, కంపెనీ ఎగ్జిక్యూటివ్ అధికారులు సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు. అలాగే రాజుపేట, బ్రాహ్మణపల్లి, సంగంపల్లి, నర్సింహాసాగర్, వాడగూడెం, బోర్నర్సాపురం, మల్లూరు గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మహిళ సోదరిమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- **26 మంది వికలాంగులకు స్కూటీలు పంపిణీ.**
- **ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట.**
- **పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**



**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 8:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మహిళా సోదరిమణులను సన్మానించిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు.

ముందుగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలతో మున్సిపల్ వారు కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ₹ 40 లక్షల రూపాయలతో 26 మంది వికలాంగులకు టీవీఎస్,జుపిటర్ స్కూటీలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.

సృష్టికి మూలం అమ్మ అని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పని చేస్తున్నారని మహిళలను అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అందుకు మహిళలకు అన్ని రంగాల్లో ముందుండి వారి ప్రతిభను గుర్తించి వారికి అవకాశాలను కల్పించడం జరుగుతుందని రాజకీయాల్లోనూ ప్రభుత్వపరంగా ఐపీఎస్ ఐఏఎస్ అధికారులుగా రాణిస్తున్నారని అన్నారు. మెప్మా సోదరీమణులకు ఈ సందర్భంగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు అనంతరం పెద్దపెల్లి మున్సిపల్ తరఫున పది లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నుగిళ్ళ మల్లన్న, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్, మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్లు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్, మున్సిపల్ అధికారులు, మెప్మా మహిళలు మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ తొలి నాడీ థెరపిస్ట్‌గా అక్షితకు ప్రపంచ గుర్తింపు

**జనగామ మార్చి 7 (డిడి 9వార్త )బ్యూరో**

సిరిసిల్ల అక్షితకు అంతర్జాతీయ గుర్తింపు - అమెరికా వర్సిటీ నుంచి డాక్టరేట్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన డాక్టర్ కల్లేపల్లి అక్షిత నాడీ థెరపీ రంగంలో తన ప్రతిభతో అంతర్జాతీయ గుర్తింపు పొందారు. అమెరికాలోని వెస్టర్న్ యూనివర్సిటీ నుంచి ప్రతిష్టాత్మక డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి నాడీ థెరపిస్ట్‌గా ఈ స్థాయి గుర్తింపు పొందిన తొలి వ్యక్తిగా ఆమె అరుదైన రికార్డు సృష్టించారు.

ప్రాచీన భారతీయ నాడీ విజ్ఞానంతో రోగుల ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉపశమనం కలిగించడంలో అక్షిత ప్రత్యేక నైపుణ్యం కనబరుస్తున్నారు. స్కానింగ్‌లు, ఎక్స్‌రేలు అవసరం లేకుండానే నాడి పరిశీలన ద్వారా రోగి శారీరక, మానసిక పరిస్థితులను అంచనా వేసి చికిత్స అందిస్తున్నారు.

పద్మశాలీ కుటుంబానికి చెందిన అక్షిత తన కృషి, పట్టుదలతో ఈ రంగంలో గుర్తింపు పొందారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె సాధించిన ఈ విజయంపై పలువురు నాయకులు, అధికారులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 07 (డిడి9 వార్త):**



తేదీ 02032026న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అండర్10, అండర్13, అండర్15 విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో అండర్ 10 విభాగంలో పెగడపల్లి సన్‌షైన్ లార్నింగ్ స్కూల్ విద్యార్థి కోడారి శ్రీహన్ష్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు మార్చి 8న హైదరాబాద్‌లో నిర్వహించబడనున్నాయి.

ఈ విషయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, నిర్వాహకులు అభిషేక్, మహేందర్, సంతోష్ మరియు కోచ్ రేగళ్ల రవి తెలిపారు.విద్యార్థి సాధించిన ఈ విజయానికి సన్‌షైన్ లార్నింగ్ స్కూల్ పెగడపల్లి కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచిఫలితాలుసాధించాలని ఆకాంక్షించారు.



# అశ్వారావుపేట మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు...

- **కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మెచ్చ..**

**అశ్వరావుపేట:మార్చి07(డిడి 9 వార్త)**

అశ్వరావుపేట మండలం గుమ్మడివల్లిగ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాజర్ గారి ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్ళారు.గ్రామ బిఆర్ఎస్ నాయకులందరితో కలిసి ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు... స్థానిక రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకొని భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్ళాలో పలు సూచనలు చేశారు. కోయరంగాపురం గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు కారం మల్లయ్య గారి ఇల్లు కాలిపోవడంతో ఈరోజు వారి వద్దకు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సాయం అందజేశారు.అధికారాలతో మాట్లాడి ఇళ్లు మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు.

నారాయణపురం గ్రామంలో కాటూరి నాగయ్య గారి మేనకోడలు(బోడపాటి వెంకటమ్మ గారి కుమార్తె) ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు అలాగే బిఆర్ఎస్ నాయకుడు జక్కుల రాంబాబు గారి మాతృమూర్తి జక్కుల నాగమణి గారు స్వర్గస్థులు అవ్వడంతో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో కోయరంగాపురం సర్పంచ్ సోడెం చిన్ని గంగమ్మ,ఉప సర్పంచ్ మడివి లక్ష్మణ్,వార్డ్ మెంబర్లు సెట్టిపల్లి కృష్ణారెడ్డి ,ముత్తమ్మ,నాయకులు చందా లక్ష్మీ నర్సయ్య,మిండ దుర్గారావు,మాజీ సర్పంచ్ చిచ్చోడు సీతారాములు ,గ్రామ కమిటీ అధ్యక్షులు కుర్సం వెంకటేశ్వరరావు, షేక్ అమీర్,పుట్ట సత్యం,చిమడబోయిన వెంకటేశ్వర రావు, మద్దాల రమణయ్య, చందా కుమారస్వామి,సాయిల సత్యనారాయణ,శ్రీను,ముత్యాల రావు,హుస్సేన్,శ్రీను,పోలిన నాగేశ్వరరావు, కంగాల.శంకర్,ఇమ్రాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ములుగులో న్యాయ విజ్ఞాన సదస్సు

- **పురుషులతో పాటు స్త్రీలకు సమాన హక్కులు ఉన్నాయి**
- **మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్**
- **మేకల మహేందర్, బానోతు స్వామి దాస్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల కామ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ, మహిళలు సామాజికంగా , ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, పురుషులతో పాటు మహిళలకు కుడా సమాన హక్కులు ఉన్నాయని,అవి ప్రాథమిక మానవ హక్కులు, విద్య హక్కు, పనిచేసే హక్కు, సమానవేతనం పొందే హక్కు, భద్రత హక్కు ఉన్నప్పటికీ ఇంకా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు ఈ ప్రాథమిక స్వేచ్ఛ కోసం పోరాడుతూనే ఉన్నారని, ప్రతి అమ్మాయి పాఠశాల కు వెళ్ళినప్పుడు, ప్రతి స్త్రీ భయం లేకుండా పని చేయగలిగినప్పుడు మరియు ప్రతి గొంతుకు సమానంగా విలువ ఇచ్చినప్పుడు మాత్రమే నిజమైన సమానత్వం సాధించపడుతుందని అన్నారు. మహిళల కోసం అనేక చట్టాలున్నాయని,ప్రతి చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,ఆర్. పి మిర్యాల శ్వేత, జి. సరిత, కె. మాధవి ,ఆర్. పి బి. అనూష సి. హెచ్ శ్రీనివాస్ మరియు మహిళలు పాల్గొన్నారు.




## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన భాగం ఫౌండేషన్

**బోనకల్,మార్చి 07,(డీడీ9 వార్త):**

భాగం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు శనివారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు.మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆ ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ ముదిగొండ మండలం లోని గంధసిరి, పమ్మి పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి కి లోనవ్వకుండా క్రమశిక్షణతో చదవాలన్నారు.ఉన్నత లక్ష్యాల నేర్పరచుకొని ఆశయ సాధన వైపు పయనించాలన్నారు .ఈ కార్యక్రమంలో భాగం సేవ ఫౌండేషన్ సభ్యులు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

- **మంగపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**



**మంగపేట మార్చి 07డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం లోని జడ్పీహెచ్ఎస్ మంగపేట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మార్గదర్శకత్వంలో, ప్రధానోపాధ్యాయులు పొదెం మేనక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఒక రోజు పాటు పాఠశాల పరిపాలన బాధ్యతలను స్వీకరించి ఉపాధ్యాయులు, అధికారులు పాత్రలను పోషించారు. పదవ తరగతి విద్యార్థిని ఎం.డి. జువేరియా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించారు. అలాగే విద్యార్థులు వివిధ అధికారులుగా బాధ్యతలు నిర్వహించారు. ఇందులో ఎం.డి. షబానా మినిస్టర్‌గా, నేహ నౌషిన్ ఆర్జేడీగా, అర్చన జిల్లా కలెక్టర్‌గా, సమీరా జిల్లా విద్యాశాఖ అధికారిగా, వందన ఎమ్మార్వోగా, అసిఫా మండల విద్యాశాఖ అధికారిగా వ్యవహరించారు. విద్యార్థులు ఆయా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ తరగతులు నిర్వహించడం, పాఠశాల క్రమశిక్షణను పర్యవేక్షించడం, పరిపాలనా విధులను నిర్వహించడం వంటి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు పరిపాలన వ్యవస్థపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, నాగేందర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అనంతరావు, సతీష్, వెంకటేశ్వర్ రెడ్డి, సునీత, అనసూయ, రాజు, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- **అడ్డుకుంటపల్లిలో వైద్య శిబిరం**
- **200 మందికి పైగా బాలికలు, ఉపాధ్యాయులకు పరీక్షలు**
- **ప్రముఖులకు సన్మానం**




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 07 (డిడి9 వార్త):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (ఎన్‌వైపీ), నిఫా, తెలంగాణ గాంధీ స్మారక నిధి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 7 నుంచి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కె. యాదవ రాజు తెలిపారు.

ఈ సందర్భంగా అడ్డుకుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎస్. నారాయణ మరియు డాక్టర్ అజయ్ (డెంటిస్ట్) పాల్గొని బాలికలు మరియు ఉపాధ్యాయులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పైగా బాలికలు, టీచర్లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా స్నేహ సాహిత్యం గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఇదే సందర్భంగా ఇటీవల జరిగిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన భార్యాభర్తలు 60, 58 డివిజన్ల కార్పొరేటర్లు మేకల శారద యాదవ్, మేకల సమ్మయ్య యాదవ్‌లను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ఆడపిల్లల విద్యను ప్రోత్సహించి వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల భద్రతకు చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

కార్యక్రమం ముగింపులో డాక్టర్ నారాయణ, డాక్టర్ అజయ్‌లను శాలువాలతో సత్కరించగా, సీనియర్ ఉపాధ్యాయులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కె. యాదవ రాజు పర్యవేక్షణలో నిర్వహించబడింది.

# గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి (HPV) వ్యాక్సిన్..

- **జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మణుగూరు ఏరియా ఆసుపత్రిలో ఆదివారం నాడు ప్రారంభం..**
- **తల్లితండ్రులు తమ పిల్లలకు నిర్భయంగా ఈ వ్యాక్సిన్ ఇప్పించండి.**
- **మండల వైద్యాధికారి డా. సునీల్, మండల విద్యాధికారి శ్రీమతి స్వర్ణజ్యోతి.**



**మణుగూరు. మార్చి 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన HPV వ్యాక్సినేషన్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైంది.మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని స్కూళ్లలోని విద్యార్థులు, మరియు స్కూల్ కు వెళ్లని 14 సం.. నిండి న మరియు 15 సం..లోపు ఆడ పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ ఇవ్వబడుతుంది. కావునా తల్లిదండ్రులు పిల్లల కు నిర్భయంగా గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ వ్యాక్సిన్ ఇప్పించాలి అని మండల వైద్యాధికారి డా. సునీల్ , మండల విద్యాధికారి శ్రీమతి స్వర్ణ జ్యోతి సూచించారు. మణుగూరు ఏరియా ఆస్పత్రిలో (గుట్ట మల్లారం) మార్చి 8 వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ HPV వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభించబడుతుందని వారు తెలియజేశారు.శనివారం నాడు మణుగూరులోని గాంధీ బొమ్మ సెంటర్ హై స్కూల్ నందు పిల్లలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, మరియు మండల విద్యాధికారి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సత్తెమ్మ, అనసూయ, స్వరూప రాణి, రాం ప్రసాద్, కృష్ణ, ప్రభావతి పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నుంచి

# రాష్ట్ర స్థాయికి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

- వివిధ కళాశాలల విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు
- హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్న విజేతలు



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 07 (డిడి9 వార్త):** పెద్దపల్లి జిల్లా నోడల్ స్థాయిలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి రౌండ్‌కు ఎంపికయ్యారు. మార్చి 5న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన శ్రీవర్షిత మొదటి స్థానం సాధించింది. అలాగే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఏ. శాంతిప్రియ, షేక్ సనా సుహానా, సుల్తానాబాద్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన పి. శివాని, యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన ఏ. ఉభయ్ రెడ్డి వరుస స్థానాల్లో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థులు త్వరలో హైదరాబాద్‌లోని తెలంగాణ అసెంబ్లీ భవనంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా "2026 కేంద్ర బడ్జెట్ - యువతరాన్ని అన్ని విధాల బలోపేతం చేయడానికి బడ్జెట్ కేటాయింపులు" అనే అంశంపై ప్రతి ఒక్కరు మూడు నిమిషాల పాటు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.

ఈ సందర్భంగా విజేతలకు నోడల్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా, నోడల్ ఆఫీసర్ ఏ. సాంబశివరావు మరియు ఇతర అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

---

## చెత్త బయట పడేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: మేయర్ మహంకాళి స్వామి

- మార్కండేయ కాలనీలో నాలా పూడికతీత పనుల పరిశీలన
- చెత్త పారేస్తే రూ.500 జరిమానా



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 07 (డిడి9 వార్త):** రామగుండం నగరంలో చెత్తను బయట పడేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి 49వ డివిజన్ మార్కండేయ కాలనీలో నాలా పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రూ.40 చెల్లిస్తే రాగ్ పిక్కర్లు నెల రోజుల పాటు ఇంటి వద్దకు వచ్చి చెత్త సేకరిస్తారని తెలిపారు. నగర పాలక సంస్థ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వాహనాలు కొనుగోలు చేయడంతో పాటు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తే కూడా కొంతమంది ప్రజలు చెత్తను రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాల్లో పడవేయడం విచారకరమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చెత్తను బయట పడేస్తున్న వారిపై రూ.500 జరిమానా విధించే యోచన చేస్తున్నామని తెలిపారు. ఏళ్ల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి పందులు, దోమల బెడద తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పారిశుద్ధ్య వాహనాలను అద్దెకు తీసుకుని అదనపు సిబ్బందితో పూర్తిస్థాయిలో కాలువల పూడికతీత పనులు చేపడతామని చెప్పారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచనలకు అనుగుణంగా నగరాన్ని "క్లీన్ అండ్ గ్రీన్ రామగుండం"గా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ స్వయంగా పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇస్తూ నాలాల్లో పూడిక తీయించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఈ గురువీర, ఈఈ పీవీ రామన్ తదితరులు పాల్గొన్నారు.

---

# సర్వేకల్ క్యాన్సర్ నివారణ లక్ష్యం



**భూపాలపల్లి మార్చి 7 (డిడి 9 వార్త)** మహిళల్లో ప్రధానంగా వచ్చే సర్వేకల్ క్యాన్సర్ నివారణ లక్ష్యంగా హెచ్ పి వి టీకాను అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పూర్తి ఏర్పాట్లు చేసిందని భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంఅండ్ హెచ్ ఓ) మధుసూదన్ అన్నారు. గత నెల 28న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.ఈ నెల 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభిస్తున్నట్టు ఆయన తెలిపారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి తో పాటు సిహెచ్ సి మహాదేవపూర్, సిహెచ్చి చిట్యాల లో 14 సంవత్సరాల నుండి 15 ఏళ్ల వయసులో పు బాలికలకు ఈ టీకాలు ఇవ్వనున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్సీల పరిధిలో మొత్తం 2400 మంది బాలికలు ఉన్నట్లుగుర్తించారు. వీరందరికీ ఈ నెల 8 నుంచి హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్లతో పాటు సూపర్వైజర్లు ఇతర పారామెడికల్ సిబ్బందితో ఇప్పటికే ఈ టీకా పంపిణీ పై శిక్షణ సైతం పూర్తి చేశారు. గతంలో ఈ టీకా ప్రధాన నగరాల్లోని కార్పొరేట్ దవఖానాలలో మాత్రమే అందుబాటులో ఉండగా ప్రస్తుతం పేద మధ్య తరగతి వర్గాలకు సైతం అందుబాటులోకి రావడం శుభ పరిణామం. హెచ్పివి టీకా తో 95 శాతం రక్షణ ఉంటుందని,ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లు 4 శాతం వరకు సర్వెకల్ క్యాన్సర్లే ఉంటున్నాయని సర్వేలు చెబుతున్నాయి. హెచ్ పి వి వైరస్ దీర్ఘకాలికంగా ఇన్ఫెక్షన్లు కలిగించి క్యాన్సర్ కు దారితీస్తుందని, చిన్న పెద్ద తేడా లేకుండా వస్తుందని డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహం జరిగి వ్యక్తిగత పరిశుభ్రత లోపిస్తే ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, సర్వేకల్ క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకా 95 శాతం వరకు రక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ టీకాను గర్భిణీలు అలర్జీ ఉన్నవారు ఇప్పటికే హెచ్ పి వి టీకా తీసుకున్న తిరిగి తీసుకోవద్దని ఆయన సూచించారు. అయితే ప్రస్తుతం ఈ టీకాను నెలరోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కింద జిల్లాలోని మూడు ప్రధాన ఆసుపత్రులలో అమలు చేస్తామని, ఆ తర్వాత మరో 60 రోజులపాటు ఎంపిక చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం ఈ టీకాను అందుబాటులో ఉంచుతామన్నారు. 3 నెలల ప్రత్యేక కార్యక్రమం అనంతరం సాధారణ టీకా కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధ, శనివారంలో మాత్రమే 14 నుండి 15 ఏళ్ల లోపు వయసు గల బాలికలకు ఈ హెచ్ పి వి టీకాను వేస్తారని డాక్టర్ మధుసూదన్ తెలియజేశారు.

---



## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**మహాదేవపూర్ మార్చి 7 (డిడి 9వార్త )** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాదేవపూర్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క థీమ్ ప్రధానంగా మహిళల, బాలికల హక్కులు. న్యాయం. కార్యాచరణ. అనే రెండు అంశాలపై దృష్టి సారించారని కేవలం చట్టాలు ఉండటమే కాకుండా, అవి క్షేత్రస్థాయిలో మహిళలకు రక్షణ, న్యాయం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ అన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు షాజహా బేగం,అనిత, కవితలతో పాటు పాఠశాల స్వీపర్ స్వరూపను శాలువాలతో సత్కరించారు. మహిళా సాధికారిత అనేది లింగ వివక్షను రూపుమాపుతుందని సీనియర్ ఉపాధ్యాయుడు రాజిరెడ్డి అన్నారు.సీనియర్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు అభ్యున్నతి సాధించాలంటే ఆత్మవిశ్వాసం అందిపుచ్చుకొని అడుగులు వేయాలని అన్నారు. ఉపాధ్యాయుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో జరిగే అసమానతలను చదువు ఒక్కటే తొలగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, అనిల్ కుమార్, సమ్మయ్య,కిరణ్ కుమార్, కోటేశ్వర్లు,శ్రీనివాస్ వెంకటేశ్వర్ల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

---





## మహిళలే సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు

- సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన

**గోవిందరావుపేట, మార్చి 7 (డిడి 9 వార్త)** పస్రా గ్రామ పంచాయితీ సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సేవలను స్మరించుకుంటూ వారు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కుటుంబాన్ని ముందుకు నడిపించడంతో పాటు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో మహిళలు ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలని, తమ హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. మహిళలు ధైర్యంగా, ఐక్యంగా ఉండి ప్రతి రంగంలో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పస్రా గ్రామ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళల సంక్షేమం కోసం గ్రామపంచాయతీ ఎప్పటికీ అండగా ఉంటుందని సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన తెలిపారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు..

- **దగ్గరుండి పరిశీలన చేస్తున్న ప్రజా ప్రతినిధులు.**

**మణుగూరు.మార్చి 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మణుగూరు జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మరియు బీసీ బాలికల వసతి గృహం,అశోక్ నగర్ అంగనవాడి కేంద్రం, అలాగే అశోక్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు మరియు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోలపిన్ని మానస,ఎస్.కె రహీం పాషా,వాంకుడోత్ నాగేంద్రబాబు, ఎస్కే కరిష్మా, ఎదలపల్లి శారద, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,చెక్కుల పంపిణీ, చేసిన మంత్రి సీతక్క

**గోవిందరావుపేట, మార్చి 7 (డి డి 9 వార్త)**

జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధికి చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వివాహాల సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఎంతో సహాయపడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, తహసిల్దార్ సృజన్ కుమార్, లబ్ధిదారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ములుగు కాంగ్రెస్ పార్టీలో మహిళా మణుల సేవలు









- **తెలంగాణ రాష్ట్ర మంత్రిగా డాక్టర్ సీతక్క**
- **ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగ కళ్యాణి సేవలు**
- **కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షురాలుగా మద్దాలి నాగమణి సేవలు**
- **ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింత నిప్పల చంద్రకళ బిక్షపతి సేవలు**
- **కాంగ్రెస్ పార్టీ ములుగు మండలం మహిళా విభాగం అధ్యక్షురాలుగా గుంటోజు పావని సేవలు**
- **మంత్రి సీతక్క ఆశీస్సులతోనే గుర్తింపు అంటున్న మహిళా నాయకురాళ్లు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలోని కొత్త జిల్లా ములుగులో కాంగ్రెస్ పార్టీ కి మహిళా నాయకురాళ్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కథనం ప్రచురిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా డాక్టర్ ధనసరి అనసూయ అలియాస్ సీతక్క ములుగు జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు చేస్తున్నారు. నక్సలైట్ నాయకురాలిగా అజ్ఞాతంలో ఉండి నిరుపేద ప్రజల పక్షాన పోరాటం చేసిన సీతక్క పార్టీ నుండి లొంగిపోయిన తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోకి అడుగు పెట్టినారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలుపొందిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి సర్కారు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా నియమించారు. ములుగు జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మద్దాలి నాగమణి కాంగ్రెస్ పార్టీ ములుగు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా సేవలందిస్తున్నారు. ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాడువాయి మండలం కామారం పిటి గ్రామానికి చెందిన రేగ కళ్యాణి రైతాంగానికి సేవ చేస్తున్నారు. ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ గా ములుగు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత నిప్పులా బిక్షపతి సతీమణి చింత నిప్పుల చంద్రకళ ములుగు ప్రజలకు సేవ చేస్తున్నారు. ములుగు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా గుంటోజు పావని నిరంజన్ చారి కాంగ్రెస్ పార్టీతో పాటు ములుగు మున్సిపాలిటీలో ఐదవ వార్డు కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ములుగు పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు రియాజ్ మిర్జా సతీమణి ఆసియా షహీన్ రియాజ్ మీర్జా ములుగు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మంత్రి సీతక్క ఆశీస్సులతో జిల్లా ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నామని వారు పేర్కొంటున్నారు.

# మణుగూరులో ఒకేరోజు ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తుల మరణం – పట్టణంలో తీవ్ర విషాదం

- **పట్టణ అభివృద్ధికి వ్యాపార రంగానికి తమదైన సేవలను అందించిన ప్రముఖులు.**

**మణుగూరు.మార్చి 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తులు ఒకేరోజు (శనివారం) అనారోగ్య కారణాలతో మరణించడం పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పట్టణ అభివృద్ధికి, వ్యాపార రంగానికి తమదైన సేవలు అందించిన ఈ ముగ్గురు వ్యక్తుల మరణం మణుగూరు ప్రజలకు తీరని లోటుగా మారింది.

మణుగూరులో ప్రముఖ మద్యం వ్యాపారిగా గుర్తింపు పొందిన డిఎన్‌సి వెంకన్న గారు (DNC Venkanna) అనారోగ్యంతో శనివారం నాడు కన్నుమూశారు. ఇటీవలే ఆయన కుమారుడి వివాహం రెండు రోజుల క్రితమే ఘనంగా నిర్వహించబడగా, ఈ అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులను,స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచేసింది.

అలాగే మణుగూరులో గిన్నెల వ్యాపారంతో అందరికీ సుపరిచితులైన బేతంచెర్ల కోటయ్య గారు కూడా కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు బేతంచెర్ల వెంకటేశ్వర్లు మరియు బేతంచెర్ల శ్రీనివాస్ ఉన్నారు. వ్యాపార రంగంలో నిజాయితీతో, సరళ స్వభావంతో కోటయ్య గారు ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఇక మరొక సంఘటన మణుగూరులో జెమినీ జ్యూవెలరీ బంగారు షాపు ఎదురుగా మొదటిసారిగా దంచాయ్ (టీ) ను ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తిగా పేరుగాంచిన కొండ్రు సీతారామయ్య గారు కూడా మరణించడం మరో విషాదంగా మారింది. మణుగూరు ప్రజలకు ప్రత్యేకమైన ధంచాయ్ రుచిని పరిచయం చేసి మంచి గుర్తింపు పొందారు. ఆయనకు ముగ్గురు కుమారులు అశోక్, గౌతమ్, కిరణ్ ఉన్నారు.మణుగూరులో వ్యాపార రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ముగ్గురు వ్యక్తుల మరణం పట్టణ ప్రజలను, వ్యాపార వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వారి సేవలను, స్నేహపూర్వక స్వభావాన్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పలువురు పేర్కొన్నారు. మణుగూరు ప్రజలు, వ్యాపారస్తులు ఈ ముగ్గురు ప్రముఖుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.











# ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రారంభం

- మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలోని మహిళా కౌన్సిలర్లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని సన్మానించిన ఎమ్మెల్యే జారే...
- పట్టణంలో ర్యాలీ నిర్వహించిన ప్రజాప్రతినిధులు అధికారులు..

**అశ్వారావుపేట:మార్చి07(డిడి9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా కౌన్సిలర్లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. మహిళలకు సమాజంలో మరింత గౌరవం, అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా స్థానిక కూడలి వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు పరిశుభ్రతపై



నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.

ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి 15 రోజులు పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ నాల్గవ వార్డులో డ్రైనేజీలను శుభ్రం చేసే పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగిస్తూ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల విజయవంతానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీ రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలుస్తుందని అన్నారు. ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను దశలవారీగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి వార్డులో ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు, దేరంగుల ప్రసాద్, దగ్గుమల్లి మౌనిక, చిన్నంశెట్టి శ్రీను, కట్ట సింధుజ, కొట్టే నాగ సునీత, షేక్ రహీన, కారం కనకదుర్గ, మిండా హరిబాబు, నార్లపాటి మహేష్ బాబు, పట్టం రమ్య, మోర్ల రాజేశ్వరి, దండ బత్తుల ఆదిలక్ష్మి, తిరుమల శెట్టి వెంకన్న బాబు, షేక్ నూర్జహాన్, నార్లపాటి దివాకర్, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబం కోసం శ్రమించే త్యాగశీలులు మహిళలు

- -సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర గొప్పది -సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు .




**భూపాలపల్లి మార్చి 7 ( డిడి 9 వార్త )**

కుటుంబ నిర్మాణం, సంక్షేమంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, సమాజ నిర్మాణంలోనూ వారి కృషి చాలా గొప్పదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శినాగరాజు అన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాటారం మండలం కేంద్రం ఎల్జి గార్డెన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మహిళ లు గర్భం దాల్చిన నుండి మరణించే వరకు అనేకమైన కష్టాలు, వివక్షలకు, హింసలకు గురవుతున్నారని, ఆర్థికంగా సామాజికంగా శారీరకంగా వారి యొక్క సర్వం సమాజ శ్రేయస్సు, కుటుంబ శ్రేయస్సు కోసం అర్పిస్తూ సమాజ అభివృద్ధికి వెన్నెముకలా తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు.

మద్యపానం, మత్తు, గంజాయి వంటి దురాలవాట్లను రూపుమాపడానికి మహిళలు తమవంతు గా కృషి చేయాలని వారు సూచించారు. మహిళలకు ఆపద వస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని జడ్జి భరోసానిచ్చారు.

అనంతరం జిల్లా కోర్టులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మహిళా ఉద్యోగులకు జడ్జి గారు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస చారి, డి. ఆర్. డి. ఓ. ప్రాజెక్ట్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి , గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, బయ్యారం సర్పంచ్ ఏనుగల లింగయ్య, మద్దెలపెల్లి సర్పంచ్ రవి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సి.డి. పి. ఓ. ఆర్.రాధిక, న్యాయవాదులు ఆకుల రాము, ఎన్.ప్రశాంత్, అబ్దుల్ కలాం తో పాటుగా, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.



# కోడంగల్ మండల అధ్యక్షులుగా మొగులప్ప నియామకం

**జనగామ మార్చి 7 (డిడి 9వార్త )**

జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అంతమొల్ల లలిత నియామకం వికారాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అంతమొల్ల లలిత,కోడంగల్ మండలం అధ్యక్షులుగా చాకలి మొగులప్ప ను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానం పలుకుతూ వారిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ. ఈసందర్భంగా నూతన సభ్యుడు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా జాతి ప్రయోజనాలకోసం చైతన్యం కోసం,వారి అభివృద్ధి కోసం ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని మా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## విప్పలమడకను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతా

- **వైరా, మార్చి 7,డిడి9 వార్త :**

వైరా మండలంలోని విప్పలమడకను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. విప్పలమడక గ్రామాన్ని తాను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. అందుకోసం ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. విప్పలమడక గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి మాట్లాడుతూ విప్పలమడక గ్రామాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా గ్రామంలో సైడ్ డ్రైన్లు నిర్మించాలని , పొలాలకు వెళ్లే రహదారులను మెటల్ రోడ్లుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. వీటితో పాటు అనేక సమస్యలు పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దింతో స్పందించిన ఎమ్మెల్యే విప్పలమడక అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయానికి రూ. 65 వేలు విలువ చేసే రెయిన్ ప్రూఫ్ టెంట్, 100 కుర్చీలను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రూ. 3.50 లక్షలతో గ్రామంలో సామాజిక సేవలు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ట్రస్ట్ సేవలు భేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, ఎంపీడీవో సక్రియ, తహసిల్దార్ సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి, ఉప సర్పంచ్ బూర్గు లూర్దమ్మ, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ లు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవులు, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ములుగు గ్రంధాలయ చైర్మన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు ప్రజలు ఎవరి గురించి ఏమీ అనుకుంటున్నారో అందరికీ తెలిసిన విషయమే ములుగు మున్సిపాలిటీ టెండర్లకు గ్రంధాలయం చైర్మన్ కి ఎటువంటి సంబంధం ఉందో అర్థం కావడం లేదు.. మేము గ్రంథాలయంకు సంబంధించిన ఫండ్స్ గురించి అడిగామా! ఆయన అంతలా ఉలిక్కి పడడానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు. ములుగు మున్సిపాలిటీ పురపాలక సంఘం అనేది ఆయనకు సంబంధించిన శాఖ కాదు మరియు దీని గురించి ఎందుకు జోక్యం చేసుకుంటున్నారు. అర్థం కావటం లేదు మేము ప్రత్యేకించి ఏ రాజకీయ పార్టీని మరియు వ్యక్తిగతంగా దూషించినట్టు మాట్లాడలేదు ఇది రాజకీయ చర్చ కాదు. ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి ఫండ్స్ అనగా మున్సిపాలిటీ ప్రజలకు సంబంధించిన సొత్తు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను కాబట్టి ఎక్కడెక్కడ ఏమేమి అభివృద్ధి పనులు చేయాలో వాటి మీద అవగాహనతో ఫండ్స్ ను అభివృద్ధికి ఉపయోగించే విధంగా అధికారం కౌన్సిలర్లకు ఉంది. ఆ బాధ్యతతోనే కలెక్టర్ కి మరియు ములుగు మున్సిపాలిటీ కమిషనర్ కి మా విన్నపాన్ని తెలియజేసుకున్నాము.



కొంతమంది అంతా నాకే తెలుసు అనే ఉద్దేశంతో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మున్సిపాలిటీలలో టెండర్ ప్రక్రియ చేపట్టాలంటే దాని కంటే ముందుగా మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు ప్రతిపాదించాలి. గ్రంధాల చైర్మన్ చెప్పినట్టు1912026 రోజున ములుగు మున్సిపాలిటీ బాడీ ఏర్పడలేదు. కావున నిధులను పక్కదారి పట్టించే విధంగా వారి ఇష్టానుసారంగా హడావుడిగా టెండర్లను పిలిచినారు. ఆ టెండర్లలో ఎవరు ముందుకు రాకపోవడం వల్ల అదే టెండర్లను రెండవసారి 2622026272 2026 మరలా రెండవసారి టెండర్లను పిలవడం జరిగింది అప్పటికి ములుగు మున్సిపాలిటీ జనరల్ బాడీ ఏర్పడింది అందరూ విధులలో ఉన్నారు అయినా కూడా అసలు టెండర్ల పూర్తి వివరాలు పనుల బడ్జెట్ తెలుపకుండా టెండర్లను రీ కాల్ చేసినారు.. టెండర్లను ఎప్పుడైనా ఏ కారణం తో నైనా క్యాన్సల్ చేసి ఆయ పనుల బడ్జెట్ మీద పున:సమీక్షించి మరల టెండర్లను పిలిచే అవకాశం డిపార్ట్మెంట్కు ఉంటుంది.. అదే అధికార బాధ్యత కొత్తగా ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు ఆయా పనులపై బడ్జెట్ పై పునసమీక్షించి టెండర్లకు మరల పిలవాలని తెలుసుకోవడం జరిగింది. దానిలో మాకు అవగాహన లేనిది ఏముంది గ్రంథాల చైర్మన్ గారు ఇష్టానుసారంగా మాట్లాడిన అవసరం ఏముంటుంది.తెలంగాణ లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ పూర్వపు టిఆర్ఎస్ పార్టీ పిలిచిన టెండర్లను రద్దుచేసి మరల కొత్తగా టెండర్లను పిలిపించింది మీరు కాదా! ఇయ్యాలే అన్ని మరిచిపోయి అన్ని తెలుసు అనే విధంగా గ్రంధాల చైర్మన్ మాట్లాడుతున్నారు. ఉన్నత చదువులు చదివిన వారికి కేటాయించే గ్రంధాల చైర్మన్ పదవి లారీకినర్స్ ఇస్తే ఇలాగే అవగాహన లేకుండా మహిళల కౌన్సిలర్స్ ను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు.. నీవు పూర్వం ఏమి చేసేవాడివో ములుగు ప్రజలకు తెలుసు ప్రభుత్వం ఏర్పడ్డాక ఏమి చేస్తున్నావో తెలుసు ప్రభుత్వం పోతే మరల ఏం చేస్తావో ములుగు మున్సిపాలిటీ ప్రజలందరికీ పూర్తిగా తెలుసు ములుగు ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు.. ములుగు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ల మీద ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదు నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే మున్సిపాలిటీ ప్రజలు తగిన గుణపాఠం తో బుద్ధి చెబుతారు.. ఇకనైనా ఎవరి పనులు వారు చేసుకపోతే మంచిదని ములుగు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ గా హెచ్చరిస్తున్నాము...ఈ కార్యక్రమం లో 2 వార్డు కౌన్సిలర్ కోయిల.లక్ష్మి. 7వార్డు కౌన్సిలర్ బైకాని సునీత ఓదెలు. 15 వార్డు కౌన్సిలర్ రెసోజు పద్మ వేణుగోపాల చారి.17 వార్డు గోనెల భరత్ కుమార్.18 వార్డు బై కానీ అనూష సాగర్ పాల్గొన్నారు.

## అంగన్వాడి, ప్రైమరీ స్కూల్ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం

**జనగామ మార్చి 7 (డిడి 9 వార్త )బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయి తండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ భవనం, అంగన్వాడి కేంద్రం మరియు వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రాంగణం, అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, గడ్డి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు చదువుకునే పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, స్కూల్లో పరిశుభ్రతను కాపాడుకోవడం సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం అందించే పోషకాహారం నాణ్యతతో అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, పిల్లల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించబోమని సర్పంచ్ హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రంలో పరిశుభ్రత పాటించకపోయినా, పిల్లల విషయంలో నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇకపై సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన అధికారులు, ఇంచార్జ్ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, కారోబార్, గ్రామ సిబ్బంది, మాజీ ఉపసర్పంచ్ మరియు గ్రామ విజయవంతం చేశారు.



## పాలకుర్తి నియోజకవర్గంలోని పలు వ్యవసాయ సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై కలిసి చర్చించిన పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 07(డిడి 9 వార్త)**

హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని వారి కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజకవర్గంలోని పలు వ్యవసాయ సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్ ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కోరారు రైతులు తమ పంటలను విక్రయించేందుకు సరైన వసతులు కల్పించేందుకు మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు వివరించారు ముఖ్యంగా రైతులకు తగిన నిల్వ గోదాములు, తాగునీటి సదుపాయం, షెడ్లు, రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు నిధులు అవసరమని ఎమ్మెల్యే గారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే గారి వినతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సానుకూలంగా స్పందించి, పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ ల అభివృద్ధికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను తక్షణమే ఆదేశించారు. రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గారు తెలిపారు పాలకుర్తి నియోజకవర్గ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్తూ రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు



## తోగ్గుడెం గ్రామపంచాయతీ లో రెండవ రోజు కొనసాగుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"..కార్యక్రమం.

**మణుగూరు. మార్చి 7**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని,తోగ్గుడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రెండవరోజు కొనసాగాయి. సర్పంచ్ మడకం క్రిష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం వద్ద కూడా పిచ్చి మొక్కలను, చెత్తా చెదారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మడకం క్రిష్ణ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల వారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రమైన,ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం క్రిష్ణ, ఉప సర్పంచ్ కొమరం మహేష్,పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి,పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళలే సమాజానికి మార్గదర్శులు

- అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్.
- అంతర్గాం ఎమ్మార్వో కార్యాలయం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.



**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 8:**

గోదావరిఖని మార్చి 07 మహిళల అభివృద్ధి లేకుండా సమాజ ప్రగతి సాధ్యం కాదని, మహిళలకు సమాన గౌరవం మరియు అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిదని అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణ పండుగ వాతావరణంలో కళకళలాడింది. మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో కార్యాలయ మహిళా సిబ్బందితో పాటు స్థానిక మహిళలు, విలేకరులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాటల పోటీలు, వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా మహిళలను ప్రత్యేకంగా సన్మానించి వారి కృషిని కొనియాడారు. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రను గుర్తించి వారికి శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణానికి కూడా బలమైన పునాది అని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాలలో అద్భుత విజయాలు సాధిస్తూ దేశాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల శక్తి, ప్రతిభను గుర్తించి వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.మహిళలకు గౌరవం ఇవ్వడం, వారి అభివృద్ధికి సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు.

కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏకాంబరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిటిఎస్, మల్యాల తిరుపతి డిటి ఆ తాసిల్దార్, శైలజ ఎంపీఎస్ఓ, వంగూరు త్రివేణి సీనియర్ సహాయకులు , గిరిధవర్ల రమేష్, శ్రీమన్, జిపిఓలు పోషాలు, సుమలత, శంకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, వినోద, పుష్పలత, శ్రీనివాస్ జూనియర్ సహాయకులు తాసిల్దార్ కార్యాలయం, ఆశ వర్కర్లు మరియు ఏఎన్ఎంలు, ఉపాధ్యాయినీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిటిఎస్ అంతర్గం రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాజేడు లో సీసీ రోడ్లకు శంకుస్థాపన – అభివృద్ధి దిశగా అడుగులు

**వాజేడు మార్చ్ 7 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మండలానికి రూ.1.40 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. ఈ నిధులతో మండలంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా వాజేడు డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ



రోడ్డుకు వాజేడు నాగారం సర్పంచ్ బోధబోయిన స్వరూప కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విక్రాంత్ బాబు మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు అక్కడి ప్రజలు వీధి రోడ్లు సక్రమంగా లేవని తమ సమస్యను తెలియజేశారని అన్నారు. వెంటనే మంత్రి సీతక్క, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు దృష్టికి తీసుకెళ్లడంతో రూ.15 లక్షలతో సీసీ రోడ్డుకు మంజూరు లభించిందని తెలిపారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం ఉప సర్పంచ్ మందపాటి సుబ్బరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు వత్సవాయి జగన్నాధరాజు, కాకర్లపూడి కళ్యాణ్, అనుముల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- రాజకీయాల్లో మహిళలది కీలక పాత్ర
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలందిస్తాం

**వైరా, మార్చి 7,డిడి 9 వార్త :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాపా చంద్రకళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైరా మండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ కార్యాలయంలో మహిళా గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి అధ్యక్షతన జరిగిన సభలో కాపా చంద్రకళ ప్రసంగించారు. మహిళలు రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని కొనియాడారు. కుటుంబాన్ని చక్కబెట్టటంలో మహిళల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ పంచాయితీ 15 రోజుల్లోపు ఫ్రీజర్ బాక్స్ ను వితరణగా ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ గ్రామంలో తమ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం చైర్ పర్సన్ కాపా చంద్రకళ, 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మిలకు గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి, ఉప సర్పంచ్ బూర్గు లూర్ధమ్మ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా చైర్ పర్సన్ కు గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో కాపా చంద్రకళ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు



కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి, ఉపసర్పంచ్ బూర్గు లూర్ధమ్మ, లయన్స్ క్లబ్ జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాను పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్లు వీరపనేని చెన్నకేశవరావు, కొలికొండ వీరభద్రరావు, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, ముత్తమాల దేవానందం, గరిడేపల్లి శ్రీనివాసరావు, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల వెంకటరత్నం, కాశిమాల సామేలు, తేళ్ళూరి వెంకటయ్య, బూర్గు నందిని, ఏఎన్ఎం వసంత రాణి పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ

- మహిళలని అన్ని రంగాలలో రాణించాలి
- మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాల తెలిపారు
- జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు
- జిల్లా అధికారులకు,ఉత్తమ మహిళా సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి07):::**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ

శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. పురుషులు, స్త్రీల కంటే ముందు మనం మనుషులం, ఆడ, మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం,స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడెద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కు టుం బం లో ఉన్న మహిళా అని , కు టుం బం లో ని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. మనందరికీ అమ్మే మొదటి దైవం, మానందరిని ముందుండి నడిపిస్తుందని తెలిపారు. పాత కాలంలో మహిళల పట్ల వివక్షత ఉండేదని,కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని,ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని.మారుతున్న నేటి కాలంలో అక్షరాస్యత టెక్నాలజీ పెరగడం ద్వారా ఈ వివక్ష తగ్గిందని అన్నారు.అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని,పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు.కుటుంబం, కుటుంబంలోని బంధాలు,విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని.మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు.జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు.మహిళలు ఏదైన సాధించగలరని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులకు, ఉత్తమ మహిళా సిబ్బందికి,ఆటల పోటీలలో గెలుపొందిన మహళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,పిడి డీఆర్డీఏ శ్రీలత, ఎస్.సి.కార్పొరేషన్ ఈడీ పద్మావతి, మత్సశాఖ అధికారి పూర్ణిమ, అడిషనల్ పిడి సుభాషిణి, డీఎంహెచ్ఓ లలిత దేవి, రంగారెడ్డి టీజీవోస్ అసోసియేషన్, ప్రెసిడెంట్ డాక్టర్ రామారావు,శాంతి శ్రీ,, రేవతి, అలివేలు, మహేశ్వరి, బాలేశ్వరి, రాణి, జ్యోత్స్న,మహిళా సిబ్బంది, పాల్గొన్నారు.





# వైరా 5వ వార్డ్‌లో పారిశుధ్య లోపం – చెత్త కుప్పల మధ్య ప్రజల జీవనం

- **చెత్తతో నిండిన 5వ వార్డ్ – అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**
- **పారిశుధ్యం ఎక్కడ? వార్డ్‌లో దయనీయ పరిస్థితులు**
- **చెత్త, మురుగునీటితో వైరా 5వ వార్డ్ ప్రజలకు నరకయాతన**
- **అధికారుల నిర్లక్ష్యం... వైరా 5వ వార్డ్‌లో పారిశుధ్య సంక్షోభం**

**వైరా, మార్చి 7,డిడి 9 వార్త :**
మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్‌లో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా పెరిగాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో చెత్త ఎక్కడపడితే అక్కడ పేరుకుపోవడం, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల దుర్వాసనతో పాటు దోమలు అధికంగా పెరిగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.

చెత్తను సమయానికి తొలగించకపోవడంతో పరిసరాలు అస్వచ్ఛంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు పడినప్పుడు డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు తెలిపారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు చేపట్టి పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని 5వ వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

# వన ప్రవేశం తో ముగిసిన నాగులమ్మ మహా జాతర





- **ఐదు రోజులుగా సాగిన మహా జాతర**
- **భారీ గా పాల్గొన్న ఆదివాసీలు,భక్తులు**
- **ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఐదు రోజులు ప్రత్యేక పూజలు**

**మంగపేట మార్చి 07డీడీ 9 వార్త**
మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో ఐదు రోజుల పాటు నాగులమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా జరిగింది.ఐదు రోజుల పాటు జరిగిన జాతర లో ములుగు జిల్లా తో పాటు ఇతర జిల్లాలనుండి ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతర లో చివరి రోజున మణి రూపం లో ఉన్న నాగులమ్మ అమ్మవారికి ,సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మ ను,ఎర్రట్టల గుట్ట కు సడాలమ్మ ను డోలు వాయిద్యాల నడుమ సాగనంపారు.ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు.అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగిసింది . ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి ,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు,కొమరం పాపారావు,ఇరప రామకృష్ణ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్య వాదములుఆలయ మేనేజింగ్ ట్రస్ట్/ఆలయ ధర్మకర్తబాడిశ రామకృష్ణ స్వామీజీ ఐదు రోజుల గా సాగిన నాగులమ్మ మహా జాతర కు సహకరించిన ప్రింట్ మీడియా మిత్రులకు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు,విద్యుత్ శాఖ అధికారులకు ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్,మంగపేట టివిఆర్ సూరి కి ,రాజకీయ నాయకులకు,అధికారులకు,ఆదివాసి కుల పెద్దలకు,జాతర లో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పి హెచ్ సి సిబ్బంది కి ,తదితరులకు నాగులమ్మ ఆలయ ధర్మకర్త ,ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ మరియు పూజారులు వడ్డెలు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు .



## పోచన్నపేట పాఠశాలలో
# వృక్షపూజ

**జనగామ మార్చి 7 (డిడి 9వార్త )**
పర్యావరణ పరిరక్షణకు వృక్షాలను కాపాడాలని జిల్లా సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి ముక్కవరం లక్ష్మి భాయి అన్నారు. శనివారం పోచన్నపేట ఉన్నత పాఠశాలలో వృక్షపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి చెట్లకు నమస్కరిస్తూ, ప్రకృతిలో చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. చెట్లు మనకు ఆక్సిజన్‌ను అందిస్తూ పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిశంకర్, ఉపాధ్యాయులు ఝాన్సీ లక్ష్మీబాయి , సంధ్యారాణి, గిరీష్,స్పందన , మంజులదేవి, రాజ్ కుమార్ , అంజయ్య,రాజేందర్ రెడ్డి శిరీష , విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికతకు పెద్దపీట
# నారాయణపురం సర్పంచ్ మడకం కుమారి,

- **సెక్రెటరీ మహేశ్వరి....**
- **మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని పిలుపు...**
- **మహిళలు చైతన్యమైతెనె గ్రామాలు పురోగతి సాధిస్తాం...**
- **రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కు ఎన్నొ సంక్షేమపథకాలు..**
- **మహిళలను మహరాణులుగ చేసెదిశగా పనులు...**
- **ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ మడకం కుమారి...**





**అశ్వరావుపేట:మార్చి07(డిడి 9 వార్త)**
నారాయణపురం సర్పంచ్ గా మడకం కుమారి, సెక్రటరీ మహేశ్వరి, వార్డు సభ్యురాళ్లు, అంగనవాడి టీచర్స్, స్కూల్ టీచర్స్ కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ మడకం కుమారి.. మహిళలు అన్నీరంగాలలో రానిస్తె నే ఇంటిల్లిపాదిని చక్కబెట్టుతారు మహిళల అభివృద్దికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసింది ఎన్నెన్నొ పథకాలు అమలుచేస్తున్నారు ఇటీవాల ముఖ్యమంత్రి దేవాదుల సందర్శించినప్పుడు మహాళలరైతులు అక్కడికి చేరుకుని సమస్య లను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు, ఉచితబస్సు ప్రయణం దేశం లొనె మంచిపేరుతెచ్చింది ప్రతిరోజు ఇంటిపనులకోసం మహిళలు సామాగ్రికి, పెండ్లిళ్లకు వెల్లెందుకు ప్రతినెల,ప్రతి రోజు ఏదొక పనిమీద బస్సుప్రయణిస్తున్నారు రూ 100 నుంచిగ్రామస్తాయి ప్రయణం,,రూ 500 పట్టణాలకు, రు1200 లు నగరాలకు బసులలో ప్రయణిస్తు పనులుచేసుకుంటున్నా మహిళా మణులు ప్రభుత్వమె ప్రయణంఖర్చులను ఆర్టిసి కి చెల్లిస్తుంది,, ప్రతిరోజు లక్షలాదిరూపాయలను మహిళలకోసం ప్రభుత్వం ఖర్చుచేస్తుంది,,

**స్వయంసాయక రుణ సాయం...**
మహిళలకు ప్రభుత్వం వడ్డీలే ని రుణాలను అందజేసింది,ఇంటిల్లిపాది అభివృద్ధి సాదించుటకు ఈరుణాలు దోహదపడుతున్నాయి ఓక్కొక్కమహిళ గ్రూపుకు రూ 15లక్షలను అందజేసింధి మండలవ్యాప్తంగా ఎన్నో మహిళా సంఘాలు నడుస్తున్నాయి ఇందులొ రెగ్యులర్ గనడిసేవి అందులొ సగమైన ఉంటాయి ఈ రుణాలు తెచ్చుకుని,2,,3,, నెలలుకావస్తుంది ఈవడ్డిలేని రుణాలతొ వ్యవసాయ పెత్తులడులు,,ఇండ్లలొ కుటీర పరిశ్రమలు నెకొల్పుకుని స్వయం ఉపాదిపొందుతున్నారు పచ్చళ్ళు తయారీ విక్రయించడం ,పాడిగేదెలు కొనుక్కుని పాలను గ్రామంలొ ఇంట్టికి హోటల్లలొ అమ్ముకుని పైసా_పైసా కూడబెట్టు కుంతున్నారు,

***రాజకీయలలో సైతం మహిళ లె ప్రజా ప్రతినిధులు..**
ఆ కోవలోనే మండలంలో చాలామంది సర్పంచులుగా ఎదిగి గ్రామ అభివృద్ధిలో పాటుపడుతున్న మహిళా మణులను నారాయణపురం సర్పంచ్ మడకం కుమారి ఒక్కరు భర్త మడకం ఆంధ్రయ అడుగుజాడల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆశీస్సులతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి బాటలు వేస్తున్న సర్పంచ్ కుమారి ఆమెకు సహాయ సహకారాలు అందిస్తున్న సెక్రటరీ మహేశ్వరి గ్రామానికి ఎంతో ఆదర్శవంత మహిళా రానులుగా రాణిస్తున్నారు. వీరు గ్రామ పంచాయతీలో మహిళా ఉద్యోగులను డ్వాక్రా మహిళలను వివో ప్రెసిడెంట్లు అంగనవాడి టీచర్లను వీరు చేస్తున్న

స్వయం సాయకంగా అభివృద్దినె కాకుండా రాజకీయలలో సైతం మహిళా లోకానికి పేద్దపీట వేస్తుంది గ్రామస్తాయిలొని అధికారులను వార్డుసభ్యులును పెద్దలను కార్యకర్తలను అందరనీ కలుపుకి వెళ్తున్న సర్పంచ్ మడకం కుమారి నారాయణపురం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో తమదైన శైలి తీర్చిదిద్దాలని భర్త ఆంధ్రయ ఆలోచనలు అనుగుణంగా పనిచేయాలని డిడి 9 వార్తకు తెలియజేశారు.

# జిఎస్ శాంతినికేతన్ వార్షికోత్సవ వేడుకలు

- ప్రతిభా పాటవాలతో ఆకట్టుకున్న విద్యార్థులు
- చిన్నారుల ఆట, పాటలతో అంబరానంటిన సంబరాలు
- వార్షికోత్సవ వేడుకలు హాజరైన మండల అధికారులు

**చర్ల, మార్చి 7( డిడి 9వార్త)**

చర్ల మండల కేంద్రంలోని జి.ఎస్ శాంతినికేతన్ విద్యాలయంలో శనివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గౌరీ శంకర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా చర్ల ఎంపీడీవో కనపర్తి ఈదయ్య, ఎంఈఓ పరిటాల వెంకటరమణ, ఎస్సై పి.కేశవ్, చర్ల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మేమున్నాం టీం ఫౌండర్ నీలి ప్రకాష్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిధులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభపాటవాలను గుర్తించి వాటిని వెలికి తీసి విద్యార్థులను ఒక మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని, వైవిధ్యాలను గుర్తించి వారిని సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా క్రమశిక్షణ, సమయపాలన, విధేయత ను కలిగి ఉండాలని వీటిని తూచా తప్పకుండా పాటించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వారు తెలిపారు. అనంతరం ఎల్ కేజీ చిన్నారులు రాష్ట్రాలు వాటి రాజధానులు, స్వీయ పరిచయం వంటి యాక్టివిటీస్ తో వారి చిలుక పలుకులతో అందరినీ అలరించి అతిధులను ఆకట్టుకొని వారి మన్ననలు పొందారు. తర్వాత 5,6,7 వ తరగతి విద్యార్థులు వేద గణితం(వేదిక్ మ్యాథ్స్)లో సంక్లిష్టమైన లెక్కలను సైతం సులభంగా అతి తక్కువ సమయంలో గుణింతాలు, కూడికలు, వేగవంతమైన గణనలు చేసి ప్రతి ఒక్కరిని అబ్బురపరిచారు. ఆంగ్లంలో ఒక నిమిషంలో 60 పదాలకు స్పెల్లింగ్స్, పేరాగ్రాఫ్ రీడింగ్ వంటి ఎన్నో ప్రత్యేక నైపుణ్యాలతో కార్యక్రమానికి హాజరైన వారందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లల్లో గణితం, ఆంగ్లం పై ఉన్న భయాన్ని తొలగించి వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలనే ఆశయంతో చర్ల ఏజెన్సీలో ఈ పాఠశాలను నిర్వహిస్తున్నామని దీనికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని వారి నృత్యాలతో అలరించి అందరిని మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

- డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన పసర: ఎస్సై తాజొద్దీన్

**గోవిందరావుపేట,మార్చి 7( డి డి 9 వార్త )**

యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పసర పోలీసులు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు.

యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, డీసీఎం డ్రైవర్లు మరియు యజమానులతో డ్రగ్స్ మరియు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి కేకేఎన్ సుధీర్ ఆదేశాల మేరకు, ములుగు డి.ఎస్.పి కిషోర్ కుమార్ మార్గదర్శకత్వంలో, పసర సీఐ దయాకర్ సూచనలతో పసర ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది.




ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు మరియు మంచి అలవాట్ల వైపు దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇదే సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై కూడా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు.

హైవే పై ఎడమ వైపున భారీ వాహనాలు నిలపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సంకేతాలు మరియు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించరాదని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప పోలీసు అధికారి నాగరాజు, సహాయ ఉప పోలీసు అధికారి నరోత్తమ రెడ్డి, ప్రధాన కానిస్టేబుల్ రవి నాయక్, లారీ సంఘం నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు. పసర, గోవిందరావుపేట, చల్వాయి ప్రాంతాలకు చెందిన ఆటో, లారీ, డీసీఎం డ్రైవర్లు, యజమానులు, స్థానిక ప్రజలు, యువకులు మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# ఏఎంసీ కాలనీ సమస్యలను పరిష్కరించండి: సర్పంచ్‌కు వినతి

- 20 ఏళ్లుగా తప్పని డ్రైనేజీ కష్టాలు
- వరదలతో విషసర్పాల భయం.. ముత్యాలమ్మ గుడి వద్ద బోరు వేయించాలి
- ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు తోకల ప్రసాద్ డిమాండ్

**భద్రాచలం మార్చి 7 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో గత 20 సంవత్సరాలుగా సరైన డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు తోకల ప్రసాద్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం స్థానిక సర్పంచ్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

కాలనీలో డ్రైనేజీలు లేకపోవడంతో మరుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతూ దోమలు విస్తరిస్తున్నాయని, దీంతో పలువురు ప్రజలు విషజ్వరాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది గోదావరి వరదల సమయంలో కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదల కారణంగా ప్రమాదకరమైన విషసర్పాలు కూడా ఇండ్లలోకి ప్రవేశిస్తుండటంతో కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు.

ఈ నేపథ్యంలో ఏఎంసీ కాలనీలో పక్కా డ్రైనేజీ నిర్మాణాన్ని తక్షణమే మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్‌ను కోరారు. అదేవిధంగా కాలనీలోని ముత్యాలమ్మ గుడి వద్ద తాగునీటి సదుపాయం లేకపోవడంతో అక్కడ నీటి బోరు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కాలనీవాసుల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు



# మంత్రి సీతక్కను శాలువాతో సన్మానించిన మైనారిటీలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను ముస్లిం మైనారిటీ సోదరులు శనివారం శాలువాతో సత్కరించారు.

సీతక్క గతంలో మన లక్ష్మీదేవి పేట ఖబర్తన్, మజీద్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తానని హామీ ఇవ్వడం తో ఇటీవల ఐదు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కావున లక్ష్మీదేవి పేట మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క కి శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి సాదిక్, అభిసేట్ , సర్పంచి బొమ్మగంటి ఓంశాంతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

